కర్నూలు | నంద్యాల వార్త

3 ఆగస్టు 2025 ఆదివారం పేజీలు 4

అన్నదాత సుఖీభవకు కదలొచ్చిన.. రైతులు

- రైతులకు ఆర్థిక సహాయం అందజేత
- హాజరైన ఎమ్మెల్యే,జాయింట్ కలెక్టర్

గూడూరు,ఆగష్టు 2, ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి రైతులు భారీగా కదలొచ్చారు. శనివారం నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని రైతులకు ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ ఆర్థిక సహాయాన్ని అధికారులు ఎంతో అట్టాహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య,ఆర్డీవో సందీప్‌లు హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మూడు మండల్లాలోని ఆయా గ్రామాల రైతులకు మూడు లక్షల 52వేల మంది రైతులకు 5 కోట్ల 72 లక్షల రూపాయలను అందించింది. ఈ మొత్తాలను ఎమ్మెల్యే,జాయింట్ కలెక్టర్లు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు దస్తగిరిరెడ్డి,సాలురెడ్డి,రవిప్రకాష్‌లు,గూడూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఎమ్మిగనూరు. ఆగష్టు (02)ప్రభాతవార్త :

ఎమ్మిగనూరు మండల పారధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం నందు అన్నదాత సుఖీభవ నిధులను రైతులకు కేంద్రం వాటతో కలుపుకొని రూ 7000 విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ రంజిత్ బాష , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మరియు జిల్లా వ్యవసాయ అధికారులు తో కలిసి విడుదలచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అయిన డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు స్ప్రెర్ పంపులు, ట్రాక్టర్ యంత్ర సామాగ్రి ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, భూ పరీక్ష లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్. సబ్ కలెక్టర్. జిల్లా అగ్రికల్చర్ అధికారికి బొకే ఇచ్చి శాలువా తో టీడీపి నాయకులు సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ , అధికారులు పార్టీ కార్యకర్తలు నరసింహులు, బిటి లక్ష్మన్న, జేసీబీ రాజు,ఈరన్న, పాండురంగ, నజీర్,రంగస్వామి. జిల్లా,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతుసోదరులు,జిల్లా వ్యవసాయ అధికారులు,ఎమ్మిగనూరు నియోజకవర్గ మండల కమిటీ సభ్యులు రైతు సోదరులు,ర్మన్లు. డైరెక్టర్లు మండల కన్వినర్ లు అన్ని గ్రామల కమిటీ అధ్యక్షులు. ప్రధాన కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ ఏదైతేనేం.. పని జరగడం ముఖ్యం..!

- కండువా మార్చెయ్.. దొరికినంత దోచెయ్..!
- కూటమిలో ఊసరవెల్లులదే పెత్తనం
- దందాలకు చెక్ పెడుతుందా..?
- ఊసరవెల్లి లీడర్స్ ను దూరం పెట్టాలంటున్న సీనియర్ నేతలు

అధికార పార్టీలో ఉంటే చాలు అడ్డగోలు వ్యాపారాలకు లైసెన్స్ వచ్చేసినట్టేనా? ఐదేళ్లు వైసీపీలో ఉండి నానా బీభత్సం చేసిన చేసిన అక్కడి ఊరసవెల్లులు ఇప్పుడు టీడీపీలోకి ఎంటరైపోయి.. పార్టీ ఏదైతేనేం మనకు మన యాపారం ముఖ్యం అంటున్నారా..? పాత, కొత్త టీడీపీ నేతలు కలిసి మెలిసి పంచేసుకుంటున్నారా..? ఎక్కడ జరుగుతోందీ దోనంబర్ దందా..? ఎవరా రాజకీయ ముసుగు కప్పుకున్న రాబందులు..? ఉమ్మడి కర్నూలు జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, ఇసుక, మద్యం దందాలు యమ జోరుగా నడుస్తున్నాయట. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని లేదు. గవర్నమెంట్ ఏదైతే ఏంటి..? కావాల్సింది కొట్టు, కాదు కూడదంటే.. కండువా మార్చు..!

కర్నూలు అగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి :

పార్టీ ఏదైతేనేం... మనకు పని జరగడం ముఖ్యం అన్నట్టుగా ఉండట ఇక్కడి వ్యవహారం. అది యాపారం.. మనకు పార్టీలు, విలువలతో పనేందని అంటున్నారట అక్కమార్కులు. కొన్ని నియోజక వర్గాల్లో టీడీపీ పాత నాయకులు వెనుకుండి నడిపిస్తుంటే మరికొన్ని చోట్ల ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి జంపైపసుపు కండువాలు కప్పుకున్నవారు తమకు అడ్డేలేదన్నట్టుగా నడిపిస్తున్నారట. సదరు ఊసరవెల్లి లీడర్స్ వైసీపీలో ఉన్నపుడు కూడా రేషన్ బియ్యం, ఇసుక,ఎర్రమట్టి అక్రమ రవాణా, అడ్డగోలు మద్యం వ్యాపారం, భూ కబ్జాలు చేసిన వాళ్లేనని చెబుతున్నారు. రాష్ట్రంలో అధికారం మారేసరికి వాళ్ళు కూడా వెంటనే కండువా మార్చేసి టీడీపీలో చేరిపోయి తమ వ్యాపారానికి అడ్డులేకుండా చూసుకున్నారన్నది లోకల్ టాక్. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి బిజినెస్ చేసిన నేతలు ఇప్పుడు టీడీపీలో చేరి యథేచ్ఛగా దందా చేస్తున్నారని చెప్పుకుంటున్నారు స్థానికంగా. అటు నందవరం మండలం నాగలదిన్నెలో వైసీపీ నుంచి టీడీపీలోకి జంపైన ఇద్దరు స్థానిక నేతలు తుంగభద్ర నది నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారట. ఆదోని నియోజకవర్గంలో కూడా ఇదే తంతు గత కొన్ని నెలల క్రితం నడుస్తోందని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు చెలామణి అయిన కొందరు ఇప్పుడు బీజేపీలో చేరి ప్రజాప్రతినిధికి తెలియకుండా అక్రమ రేషన్ బియ్యం, కర్ణాటక మద్యం, ఎర్రమట్టి, ఇసుక అక్రమ తవ్వకాల్లో మునిగి తేలుతున్నట్టు సమాచారం. ప్రజాప్రతినిధికి తెలియడంతో అందరికీ గట్టిగా వార్నింగ్ కూడ ఇచ్చినట్టు సమాచారం. దీంతో అదోనిలో రేషన్ బియ్యం దందాను గుట్టు చప్పుడు గా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మంత్రాలయం వైసీపీలో..

• వివరాలు 2లో

మా పరిపాలనలో.. ప్రజలందరూ సంతోషంగా

: జొహరాపురంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్..

కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 2 ప్రభాతవార్త ఈరోజు సాయంకాలంఇంటింటికీ తిరిగి ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్ తమ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజ లందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని జొహరాపురంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు 1వ తేదీనే అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేశామన్నారు. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో నాయకు లందరం భాగస్వాములై ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తున్నట్లు చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా ప్రగతికి పాటుపడాలి

: నగరపాలక సర్వసభ్య సమావేశంలో మంత్రి టీజీ భరత్.
: రూ.29.58 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్.
: వ్యక్తిగత దూషణలతో సభ వాయిదా.

కర్నూలు అగస్టు 2,ప్రభాతవార్త

నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంత్రి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరయ్యారు. 31 అజెండా అంశాలపై చర్చించారు. రూ..29.58 కోట్ల నిధుల ఖర్చుకు పచ్చజెండా ఊపారు. పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అజెండా అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. ఇటివల సంతోష్ నగర్ వద్ద ప్రధాన పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని, అభివృద్ధి పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. నగరాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఏ వార్డు లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన, ప్రారంభోత్సవాలకు సంబంధిత అవార్డు కార్పొరేటర్కు సమాచారం ఇవ్వాలని, కోరారు. అందుకు మేయర్ కలుగజేసుకొని గౌరవ సభ్యులకు తప్పక మర్యాద ఇవ్వాలని, భవిష్యత్తులో తప్పకుండా అలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాల వద్ద గల షాషా మసీదు ముందు ఉన్న దుకాణాల గురించి చర్చ జరిగింది. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మసీదు యాజమాన్యంతో మాట్లాడి వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయం చేయడం జరుగుతుందని చెప్పారు. 31 అజెండాల చర్చ అనంతరం మధ్యలో 12.వ. వార్డ్ కార్పొరేటర్ క్రాంతి కుమార్ కలగజేసుకుని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సి బిల్లుల పేరుతో 15 కోట్ల రూపాయలు 108 పనులకు 15 కోట్ల రూపాయలు ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్లు కలిసి టెండర్లకు పోకుండా పందికొక్కులా దోచుకున్నారని అనడంతో వైసీపీ కార్పొరేటర్లు వ్యక్తిగత దూషణలకు పాల్పడడం సరికాదని వైసీపీ కార్పొరేటర్లందరూ పోడియం ముందు కేటాయించి నిరసన తెలియజేశారు. కథలో గందరగోళం ఏర్పడింది. మేయర్ సభను పదినిమిషాలు వాయిదా వేశారు. కార్పొరేటర్లు అందరూ బయటికి వెళ్లిపోయారు. ఇదే సమయంలో టి.జి. భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత సభ నుండి వెళ్లిపోయారు. ప్రారంభించగా సభ్య లకోరం లేకపోవడంతో సభ వాయిదా వేశారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది : మంత్రి

నంద్యాల, అగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి :

దేశానికి అన్నం పెట్టే రైతున్న బాగుంటేనే దేశం, ఆరాష్ట్రం బాగుంటాయని అలాంటి రైతుల శ్రేయస్సును తెలుగు దేశం ప్రభుత్వం కోరుకుని అన్నదాత సుఖీబవ అనే పథకానికి రైతులకు అందిస్తుందని రాష్ట్ర న్యాయ, ముస్లీం,మైనార్టి సంక్షమే శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శనివారము రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రకాశ్ జిల్లా దర్శిలో అన్నదాత సుఖీబవ కిసాన్ పథకము 2025,2026 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కోక్కరైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ 5000 పియంకిసాన్ పథకము కింద రూ 2000 మొత్తం రూ 7000రైతుల అకౌంటుకు జమ చేశారు అందులో బాగంగా నంద్యాల జిల్లాలో నంద్యాల మండల పరిదిలోని కానాల గ్రామంలో బుగ్గరామేశ్వర దేవాలయం ఏర్పాట్లు చేసిన అన్నదాత సుఖీభవ కిసాన్ పథకము విడుదల సందర్భముగా ఏర్నాటు చేసినసభలో మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొన్నారు. ఈస్దందర్భముగా మంత్రి మాట్లాడుతూ రైతులు పంట వేసినప్పటి నుండి దాన్యం ఇంటికి వచ్చేవరకు ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు దరలు కల్పించడము జరుగుతుందన్నారు. రైతు బాగుంటునేదేశం అబివీద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతోముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు రైతుల సంక్షేమం కొరకు విశేష కృసి చేస్తున్నారని చెప్పారు.దేశంలో ఎక్కడ లేని విదముగామరన రాష్ట్రంలోసంక్షేమ పథకాలు అమలు చేయడము జరుగుతుందన్నారు. రైతుల పంట వేసి నష్ట పోచినట్లతే వెంటనే వారికి ఇన్సూరెన్సు ద్వారా నష్టపరిహారము ఇవ్వడము జరగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులువిత్తనాలు పురుగుమందులు ఇవ్వడము జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ క్రాప్ పంటనమోదు చేసుకోవాలని ఈక్రాప్ పంట నయోదు ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు సులబతరముగా అంద జేయడము జరుగుతుందన్నారు. రైతులు అదునిక వ్యవసాయ పద్దతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పు కనిపించే విదముగా సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడము జరుగుతుందన్నారు. గతంలో పించనులు రేషన్ కార్డులు కావాలంటే కార్యాలచయం చుట్టు తిరిగే వారని నేడు అదికారులు ప్రజాప్రతినిదులు లబ్దిదారులు గుమ్మం వద్దకే వస్తున్నారని చెప్పారు. మహిళలకు ఉచిత గ్యాస్,తల్లికివందనము, పథకాలు మా ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. అగస్టు 15 నుండి ఉచిత బస్ సౌకర్యము కల్పిస్తుందని చెప్పారు.నిరుదోగులకు నిరుద్యోగబృతిన కూడా అమలు చేస్తామని చెప్పారు. గతంలో చెరువులు నిండే పరిస్తితి ఉండేది కాదు నేడు కాలువల ద్వారా కుంటలను నింపుతున్నామని చెప్పారు.అనంతరము కలెక్టరుతో కలిసి అన్నదాత సుఖీబవన పథకము కింద 206052మంది రైతులకు 14057 కోట్ల మెగా చెక్కును రైతులకు అందించారు.



అన్నంపెట్టి కొత్తపెన్షన్ల పంపిణి

- ఎమ్మెలే య భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, ఆగష్టు 2, ప్రభాతవార్తః

అమ్మ నాన్నలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లకు అర్హులైన వారికి సొంత నిధులతో అన్నదానం చేసి పెన్షన్లు పంపిణి చేయడం ఆనదంగా ఉందని ఎమ్మెల్యే అఖీలప్రియ తెలిపారు. శనివారం స్థానిక మార్కెట్‌యార్డులో ఆళ్లగడ్డ పరిధిలోని అన్ని మండలాల్లోని కొత్తపెన్షన్ దారులకు పెన్షన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మా తల్లిదండ్రులను ఇప్పుడు నేను చూడలేకపోయాని మీ అందరిలో వారిని చూస్తున్నా అన్నారు. ఇది ఇప్పటి నుండి వచ్చిన పద్ధతి కాదని మా నాన్న గారు భూమా నాగిరెడ్డి ఉన్నప్పటి నుంచి ఇలా భోజనాలు పెట్టి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన ఆశయాలు నేరవేర్చేవిధంగా కృషిచేస్తానని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ఆరుమండలాల కొత్తపెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో.. నలుగురికి గాయాలు

కొత్తవల్లె. ఆగష్టు 2, ప్రభాతవార్తః పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఉదయాన్నే ఇళ్ళవద్ద అడుకుంటున్న తనుశ్రీ అవంతి, అనే ఇద్దరు చినా న్నరులు ఇంటి వద్ద అడుకుంటున్న సమయంలో దాడిచేసింది. అలాగే రహదారిపై నిలిచివున్న తేజ అనే యువకున్ని, వెంకటేశ్వర్ అనే వ్యక్తిపై దాడిచేసింది. దీంతో వారికి గాయాలు అయ్యాయి. అనంతరం వారు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్నారు. ఈకుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. బయటకు వెళ్లాలంటు భయంగా ఉందని చిన్నారుల పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని అవేదన వ్యక్తం చేసు న్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ర్యాగింగ్ అంశం.. వాస్తవం కాదు

: మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కే చిట్టి నర్సమ్మ

కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 2 ప్రభాతవార్త:

మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం అంశంలో ఎటువంటి వాస్తవం లేదని ర్యాగింగ్ కి ఏ మాత్రం సంబంధం లేదని యాంటీ ర్యాగింగ్ కమిటీ విద్యార్థులతో కూర్చొని మాట్లాడటం జరిగిందని వారితో లిఖితపూర్వకంగా కూడా సమాధానాలు తీసుకున్నదని వారి విచారణలో ఎక్కడ కూడా విద్యార్థులు ర్యాగింగ్ జరిగినట్ల చెప్పలేదని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నర్సమ్మ అన్నారు. అసలు మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని ఈ సమయం లో ఉత్సవాల అంశాన్ని ర్యాగింగ్ పేరుతో ప్రచారం చేయడం విద్యార్థులకు నష్టం అని ఇది బావ్యం కాదని అన్నారు . హాస్టల్లో ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు స్వచ్ఛంగా జరుపుకునే ఉత్సవాలకు సంబంధించిన అంశమని అయినప్పటికీ ఆ అంశంపై కూడా ఎవరైనా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినట్లు విచారణ లో తేలితే వాటి విషయం పై కూడా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఉత్సవాల విషయంలో అంతర్గతంగా జరిగే అంశాలకు ర్యాగింగ్ కు ముడి పెట్టడం సమంజసం కాదని సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పూర్తి స్థాయి లో చర్యలు తీసుకుంటామని కాలేజి ఒక కుటుంబం లాంటిదని ఏ ఒక్కరికీ ఇబ్బంది కలిగినా అది మంచిది కాదని తెలిపారు.

ఎవరుంటే.. నాకేంటీ..!

- కనీస పరిజ్ఞానం లేని డిప్యూటీ తహసీల్దార్..
- కార్యాలయం ఎదురుగానే మూత్ర విసర్జన
- పట్టపగలే ఈ ఘనకార్యం
- చీదరించుకున్న మహిళా ఉద్యోగులు, మహిళా రైతులు

మంత్రాలయం, ఆగస్టు02, ప్రభాతవార్త;

ఆ ప్రభుత్వ ఉద్యోగికి వయస్సు పెరిగింది కానీ బుద్ధి మారలేదు. ఆ బుద్ధి కుక్క తోక వంకరలా తయారయ్యింది. ఈయన పై గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. విధులకు ఆలస్యంగా రావడం, సంతకాలకు వెళ్లిన రైతులను చీదరించుకోవడం, సంతకం పెట్టనని ఖరాఖండీగా చెప్పడం ఈయన నైజం. వీఆర్వోలు ఏదైనా ఫైలు తీసుకెళ్తే దాదా మామూలు లేదా వీఆర్వోలను వేధించడం, విధి నిర్వహణలో తమ్ముడు తమ్ముడే ప్యాకాట ప్యాకెటే అంటూ చెప్పడం సర్వసాధారణంగా మారింది. ఈ సంఘటనలు అన్ని ఒక ఎత్తుగా కాగా శనివారం జరిగిన సంఘటన మరో ఎత్తు. పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అందరూ చూస్తుండగా బహిరంగంగానే తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలోనే మూత్ర విసర్జన చేశాడు. ఆ రహదారిపై తహసీల్దార్ కార్యాలయానికి మహిళా ఉద్యోగులు, మహిళా రైతులు ఆయన పక్కనే వెళ్తున్నా ఇంగిత జ్ఞానం లేకుండా, కనీస పరిజ్ఞానం మరిచి ఎవరు ఉంటే నాకేంటి అన్న చందంగా వారి ఎదురుగానే మూత్ర విసర్జన చేయడం గమనార్హం. అటుగా వెళ్తున్న రైతులు ఈయన చేస్తున్న ఘన కార్యాలు చూసి ముక్కున వేలేసుకున్నారు. ఈయన ఉద్యోగ, లేక మతి స్థిమితం లేని వ్యక్తా.. అంటూ అందరూ చర్చించుకుంటున్నారు. ఇదే కార్యాలయం పక్కలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాత సుఖఖభవ, పీఎం కిసాన్ కార్యక్రమం జరుగుతుండగా ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో రైతులు, మహిళా రైతులు, నాయులు అటుగా వెళ్తున్నా ఇవేమి తనకు పట్టనట్లుగా అందరూ చూస్తుండగానే మూత్ర విసర్జన చేశాడు. గతంలో కూడా మండలంలోని సౌలాహల్లి గ్రామానికి చెందిన దళిత మహిళను బెదిరించి దురుసుగా ప్రవర్తించిన విషయం విధితమే.

కోటి మునులకు మేటి మునులు చింతలముని, నల్లారెడ్డి

ఆస్పరి,ఆగష్టు 2,ప్రభాతవార్త: కోటి మునులకు మేటి మునులు శ్రీ ఆది చింతలముని, నల్లారెడ్డి స్వాములు విరాజిల్లుతు భక్తుల కోరికలు తీర్చేవారన్నారు. మండల పరిధిలోని తంగరడోణ గ్రామంలో శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈ నెల 3నుండి 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పి.పార్వతి, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ పెద్దలు సీతారామిరెడ్డి, వెంకన్నలు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రతి ఏడాది శ్రావణ మాసంలో శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాములు గురుశిష్యుల భంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతాయన్నారు. దశమి ఉత్సవాల సంధర్భంగా శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విధ్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 3వ తేదీ ఆదివారం శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురుశిష్యులైన శ్రీచింతాలముని నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణములను మేళ తాళాలతో భజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. 4వ తేదీ సోమవారం తెల్లవారుజామున స్వామి వార్లకు కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకు పూజ తదితర పూజలను పూజారులు నిర్వహిస్తారు. శ్రీ చింతలమునిస్వామి ఆలయం నుండి స్వామివారి ఆశ్వవాహానాన్ని, పల్లకిని గ్రామ పూర్వ వీధుల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామివారి ఆశ్వానికి భక్తులు పండు మిఠాయిలు తినిపిస్తారు. అశ్వం మిఠాయిలు, పండ్లు తింటే భక్తుల కోర్కెలు తీరుతాయని వారి నమ్మకం. 5వ తేదీ మంగళవారం చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు ప్రతి ఏడాది లాగానే రాక్షసులకు పశువుల బలిధానం సమర్పిస్తారు. మూడు రోజుల పాటు జరిగే దశ ఉత్సవాలలో ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అన్నదాన కార్యయక్రమం చేపడుతున్నారు. మూడు రోజుల పాటు జరిగే దశ ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.మస్తాన్‌వలి భంధోబస్తు ఏర్పాటు చేశారు.

స్వామివారి జీవిత చరిత్ర : మహాబూబ్‌నగర్ జిల్లా గద్వాల తాలుకా మునిచక్రవర్తి పల్లెలో మాలకేశవదాసు తోట లక్ష్మిదేవి దంపతులకు సప్తరుసుల వరప్రసాదంలా చింతలమునిస్వామి జన్మించాడు. అక్కడ తిమ్మప్పస్వామి గ్రామస్తులతో ప్రజలారా పడమర ధిశలో చింతచెట్టు కింద జన్మించిన బాలుడుని తిమ్మప్ప రథోత్సవంపై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడ స్థల పురాణం చెబుతుందని ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. ఋషుల ఆగ్నమేరకు మునిస్వామి తన 12వ ఏటా స్వగ్రామం మందకాలు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగరడోణ మజారా గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ, పెద్ద ఓబులిరెడ్డి ఇంట్లో 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పని చేశారు. ఆ దంపతులు మునిస్వాముని సాక్షాత్తు దైవస్వరూపుడని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్లి పోయాడు. ఇలా గురుశిష్యులు గోనేగండ్ల, కల్లాపరి, దొడగొండ, తోగలగల్లు, ఆదోని,దోడ్డనగేరి భక్తులకు మహిమలు చూపారు. చివరికి తంగరడోణ గ్రామంలో జీవ సమాధి అయి భక్తుల నిరాజనాలు అందుకుంటున్నారు. అప్పటి నుండి ఈ గురుశిష్యుల దశమి ఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా జరుపుకుంటున్నారు.

పార్టీ ఏదైతేనేం.. పని జరగడం ముఖ్యం..!

(మొదటి పేజీ తరువాయి) : కీలకంగా ఉండే ఓ స్థానిక నేత ఫుల్లుగా కర్ణాటక మద్యం, రేషన్ బియ్యం, ఇసుక వ్యాపారం చేశారని, అలాగే కోసిగి మండలంలోని గతంలో తీసుకొని ఉన్న ఇంటి పట్టాలను తోలగిస్తామని బేదిరించి డబ్బులు ఇవ్వకపోతే తోలగిస్తామని నాయకులు యద్దేచ్చగా కోనసాగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే..... అతను టీడీపీ కండువా కప్పుకుని తన అక్రమ వ్యాపారానికి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. మరోనేత జగనన్న కాలనీలో భూ కబ్జాలకు తెరలేపినట్టు సమాచారం. ఈ మధ్యనే ఈ విషయాలపై నియోజకవర్గ ఎమ్మెల్యేల దృష్టికి వెళ్ళడంతో ఊసరవెల్లి లీడర్స్ కు వార్నింగ్ లు ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఓవైపు అక్రమ మద్యం, రేషన్ బియ్యం, అక్రమ ఇసుక తవ్వకాలు సహించేది లేదని స్వయంగా సీఎం చంద్రబాబు తరచూ హెచ్చరిస్తుంటే మరోవైపు పార్టీ మారి వచ్చిన నాయకులు..... పాత టీడీపీ నేతలు కూడబలుక్కుని మరీ..... ఊరిమీద పడుతున్నారని ఘాటుగానే మాట్లాడుకుంటున్నారు ఉమ్మడి కర్నూలు జిల్లాలో. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని ఈ దందాలకు చెక్ పెడుతుందో లేదో చూడాలి మరి.

బాపనదొడ్డిలో సీతారాముల, సుంకులాపరమేశ్వరి విగ్రహాల ప్రతిష్ట

క్రిష్ణగిరి, ఆగస్టు2, ప్రభాతవార్త ; మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో ఈనెల 4తేది నుంచి 6వతేది వరకు సీతారా ముల, సుంకులాపరమేశ్వరి విగ్రహాల ప్రతిష్ట మరియు ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట జరు గునని గ్రామపెద్దలు తెలిపారు. 4వతేది సోమవారం మహాగణపతిపూజ, పుణ్య హవచనం, ఋత్విగ్వరణం, మాతృకాపూజ, మహామంగళహారతి తదితర కార్యక్రములు జరుగునన్నారు. 5వతేదిన సీతారామస్వామి, సుంకులా పరమేశ్వరి మూల మంత్రహోమాలు, మహా మంగళహారతి, ప్రాతకాలపూజ, యాగమండప జపాదిపూజలు తదితర పూజలు జరుగునన్నారు. స్వామి అమ్మవార్ల విగ్రహాలు గ్రామోత్సవం జరుగునన్నారు. 6వతేదిన ప్రాతకాల పూజలు, గ్రామ పరిభ్రమణ దిగ్బంధం, ఉదయం 11.15 నిమిషములకు తులాలగ్న శుభపుష్కరాంశము నందు సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట, సుంకులాపరమేశ్వరి ప్రతిష్ట, ధ్వజస్తంభప్రతిష్ట, బొడ్రాయిప్రతిష్ట కక్షాక్షిజ్వాల, కూష్మాండచేధన, బలిమహపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరుగునన్నారు. తీర్థప్రసాదవినియోగం, వేద ఆశీర్వదం జరుగునన్నారు. ఈ కార్యక్రములు కె.యి సోదరులు మాజీ ఉపముఖ్యమంత్రి కె.యి క్రిష్ణమూర్తి, మాజీ మంత్రి వర్యులు కె.యి ప్రభాకర్, మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న అధ్వర్యలో జరుగునన్నారు. ముఖ్య అతిధిగా పత్తికొండ ఎమ్మేల్యే కె.యి శ్యాంకుమార్ పాల్గొంటారు. ఈ దేవాలయం విగ్రహాలను మరియు ధ్వజస్తంభాలను కె.యిజయన్న,జయమ్మ దంపతులు అందజేశారన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఉత్సవ కమీటీ సభ్యులు, గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

రైతు అభివృద్ధే టిడిపి ధ్యేయం

-మండలంలో 7734 రైతు కుటుంబాలకు రూ,5.38 కోట్లు రైతు ఖాతాల్లో జమ

- టిడిపి మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి

బండిఆత్మకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త ;

రైతుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నగదు జమ కార్యక్రమం నిర్వహించారు. లాయర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా హామిల్లో భాగంగా రైతుల కొరకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కలిసి ఏడాదికి రూ.20 వేలు రైతు కుటుంబానికి అందజేస్తానని చంద్రబాబు అనాడు హామి ఇచ్చారు. మొదటి విడతలో ఒక్కొక్క రైతు కటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ రూ.5 వేలు, కేంద్రం వాట రూ.2 వేలు మొత్తం రైతు ఖాతాకు రూ.7 వేలు జమచేశామన్నారు. ఈపథకం ద్వారా రాష్ట్రంలో 46,85,838 మందికి లబ్ది కలుగుతుందని దీని కోసం రూ.2342.92 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశారని తెలిపారు గత ప్రభుత్వం రైతులను మభ్యపెడుతుందని సబ్సిడి యంత్రాలు, వ్యవసాయ పరికరాలు, కార్పొరేషన్ లోన్లు ఏమి ఇవ్వకుండా రైతులను దగా చేసిందని కానీ ఈప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు కావాల్సిన పరికరాలు సబ్సిడీలు అందజేసిందని తెలిపారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరగుతుందని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో పిల్లలు ఎంత మంది ఉన్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఆగష్టు 15 నుంచి శ్రీశక్తి పథకం కింద ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు గత 18 సంవత్సరాల తరువాత జూలై నెలలో నిండుకుండలా కళకళలాడుతుందని తెలిపారు. కౌలు రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తు వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసేదిశగా రాష్ట్ర ప్రభుత్వం రూ.3826 కోట్ల పంట రుణాలు మంజూరు చేసిందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతిరైతు లబ్దిపొందాలని తెలిపారు. అనంతరం మెగా చెక్కును స్థానిక రైతులకు అందజేశారు. ఈకార్యక్రంలో నంద్యాల జిల్లా డిఆర్సీ డిడిఏ మద్దిలేటి, ఏడిఏ చెన్నయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్, టిజిపి వైస్ చైర్మన్ మనోహర్ చౌదరి, ఎమ్మార్వో పద్మావతమ్మ, టిడిపి నాయకులు సాయిబాబారెడ్డి, భరద్వాజశర్మ, బైరెడ్డి పాలసుబ్బారెడ్డి, మధు, టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

- కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు

కౌతాళంరూరల్, ఆగస్టు02, ప్రభాతవార్త;

రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన కౌతాళంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ పేదల దరికి చేరుస్తున్నాడన్నారు. పేదల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని చెప్పారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలు కావడంతో ఖరీఫ్, రబీ, వేసి సీజన్‌లలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఆ డబ్బులను రైతులు పంటల పెట్టుబడులకు ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఎరువులు, విత్తనాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబునాయుడు వెనక్కు తగ్గలేదన్నారు. ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ మరోవైపు సంక్షేమ పథకాలను పేదల దరికి చేరుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కురువ వీరేష్, ముల్లా నభిసాబ్, టీడీపీ నాయకులు రాజానంద్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలి

- మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.జి.శ్రీనివాసులు

ఆదోనిలీగల్, ఆగస్టు02, ప్రభాతవార్త ;

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.జి.శ్రీనివాసులు, డీహెచ్‌పీఎస జిల్లా సహాయ కార్యదర్శి టి.వీరేష్, నేషనల్ ట్రైన ఫెడరేషన్ రాయలసీమ ఇన్‌చార్జి మోపిరి సూర్య, బీఎస్పీ ఆలూరు ఇన్‌చార్జి రామలింగ, సుగుణ్యమ్మ, విజయ్, శంకర్, నాగరాజు అన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దళిత, గిరిజన, మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పడమటి ప్రాంతమైన ఆదోని డివిజన్‌లోని గ్రామీణ ప్రాంతాల్లోని దళితులపై అగ్రకులాలతో పాటు వెనుకబడిన కులాల వారు కులాధిక్యత కలిగి సాంఘిక వివక్షత చూపడం, వారిపై భౌతిక దాడులు, అత్యాచారాలకు పాల్పడడం కొత్త కాదన్నారు. ఇటీవల అధికార పార్టీ వారు దళిత సర్పంచ్ చంద్రశేఖర్ పట్ల వివక్షత చూపడం తెలిసిందేనన్నారు. దళితులపై ఎలాంటి దాడులు, అవమానకర వ్యాఖ్యలు చేయకుండా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలన్నారు. ఈనెల 6వ తేదీన కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టే ధర్నాకు దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళిత సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవామానించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

రైతులకు అందుబాటులో పశువుల దాణా

- పశువులకు పౌష్టికాహారమే దాణా - మండల పశువైద్యాధికారి ఎన్.జి.వెంకటేష్

దేవనకొండ, ఆగస్టు02, ప్రభాతవార్త ;

పశువుల యజమానులు, రైతులకు అందుబాటులో పశువుల దాణా ఉందని, పశువులకు పౌష్టికాహారమే దాణా అని మండల పశు వైద్యాధికారి డా.ఎన్.జి.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం దేవనకొండ మండలానికి వచ్చిన పశువుల దాణాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. 126 బ్యాగులు (50కేజీలు) వచ్చాయన్నారు. మొత్తం ఆరు టన్నుల 300 కేజీల దాణా రావడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు దాణాను తరలిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లోని రైతులు రైతుసేవా కేంద్రాల ద్వారా దాణాను పొందవచ్చన్నారు. పశువుల సంరక్షణకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు ఏవైనా జబ్బులు చేస్తే వెంటనే పశువుల ఆసుపత్రికి తీసుకొచి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.

సంక్షేమపథకాలు, రాష్ట్రాభవృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

చాగలమర్రి, ఆగష్టు 2, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా పేర్కొన్నారు. శనివారం ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు అవరణలో వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఆయన మాట్లా డుతూ చాగలమర్రి మండలానికి నూత నంగా 112 వితుంతు పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు అవరణలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నూతన వితంతు పెన్షన్‌దారులకు అన్నదానం నిర్వహించి పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో భాగంగా రెండవ తేది అన్నదాతన సుఖీభవ పథకం కింద రైతుసోదరులందరికి మొదటి విడతలో కేంద్రం నుంచి రూ.2000లు, రాష్ట్రం నుండి రూ.5 వేలు వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు. ఆగష్టు 15 మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రోడ్ల వ్యవస్థ పరిశ్రమలు సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని ఇది చూచి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, డిప్యూటి ఎంపీడిఓ తారకేశ్వరీ, సచివాలయ కార్యదర్శులు టిడిపి నాయకులు అలాం సాగర్ హానిఫ్, ముల్లా గఫార్, నాగూర్, మహమ్మద్, బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి, బారిక్‌శామల్, బజాజ్ షోరూం ప్రొప్రైటర్ ఫరూక్, నాయకులు పాల్గొన్నారు.

నిరూపయోగంగా మారిన నాగటూరు ఎత్తిపోతల పథకం

నందికొట్కూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :

వందల కోట్లతో ఏర్పాటు చేసిన నాగటూరు ఎత్తిపోతల పథకం నేడు అధికారుల,పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిరూపయోగంగా మారిందని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెయోక్రసీ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం ఎత్తిపోతల పథకాన్ని, ఎండి పోయిన పంటలను న్యూడెమోక్రసీ పార్టీ బృందం పరిశీలించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు కంది, మొక్కజొన్న పంటలకు నీళ్ళు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతుల నుండి ఎకరాకు రూ.వెయ్యి చొప్పున వసూలు చేసి మోటారు రిపేరీ చేసి గతంలో నీళ్ళు వదిలారన్నారు. ఈ సంవత్సరం ప్రాజెక్టు నందు దొంగతనం జరిగినందు వలన నీళ్ళు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. కావున ఎమ్మేల్యే గిత్తా జయసూర్య, ఎం.పి. బైరెడ్డి శబరి స్పంధించి నాగటూరు ఫేస్-1 ఫేస్-2 ఎత్తిపోతల పథకానికి నిధుల కొరత తీర్చి రైతులపై భారం పడకుండా మెయింటినెన్స్ ఖర్చులు ప్రభుత్వం మే భరించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహులు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కె.అరుణ్‌కుమార్, రైతు ఊలీ సంగం జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

వెల్దుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త :

వెల్దుర్తి మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు చేసు్తన్నామని సిడిపిఓ లూక్ అన్నారు.మండలంలోని చెరుకులపాడు,అల్లుగుండు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. తల్లిపాలతో పిల్లల్లో వ్యాధినిరోధరశక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి, సరస్వతి, పంచాయతీ కార్యదర్శి గురుస్వామి,అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చరకకాలనీ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాలవారోత్సవాలు

: తల్లులు పిల్లలకు మురిపాలతో పౌష్టికబలం : అంగన్ వాడి కార్యకర్త ఎస్‌కే.షరీఫ

ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆత్మకూరు, ఆగష్టు02, ప్రభాతవార్త :

తల్లి మురిపాలు బిడ్డకు ఎంతో పౌష్టికబలం అందిస్తాయని అంగన్‌వాడి కార్యకర్త షరీఫ అన్నారు. శనివారం మండల పరిధిలోని చరకకాలనీ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్యశాఖ ఏఎన్ఎం శారద, ఎంఎల్‌హెచ్‌పి ఉమాదేవి, ఆశా కార్యకర్త దానమ్మ, ఆయా విజయమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం తినిపించడంలో తల్లులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఆరోగ్యజాగ్రత్తలు పాటిస్తూ బిడ్డకు పౌష్టికహారం అందించే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. పిల్లలకు పాలు, గ్రుడ్లు, మాంస ఉత్పత్తులు అందించాలన్నారు. గర్భణీ మహిళలు అంగన్‌వాడి కేంద్రంలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునే విదంగా ముందుకు రావాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకొని బిడ్డతో పాటు తల్లి క్షేమంగా ఉండాలన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చిన్న పిల్లల తల్లులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున అంగన్‌వాడి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ముఖ్యమంత్రికి పాలాభిషేకం

పాములపాడు రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త ;

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమచేసిన సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్‌నాయుడు రైతులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మహేష్ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మధుకృష్ణ, నాయకులు అబ్దుల్ హాఫీజ్, మోహిద్దిన్, శేఖర్, రామకృష్ణ తదితరులరత్నరాధిక, ఎంపిడిఓ కార్యాలయ అధికారి ఉమ్మర్, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రౌడీషిటర్లకు కౌన్సిలింగ్

కొలిమిగుండ్ల, ఆగష్టు 2, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ అవరణలో శనివారం సిఐ రమేష్ బాబు అదేశాల మేరకు కొలిమిగుండ్ల ఎస్ఐ గోపాల్ మండలంలోని ఫోక్సో కేసుల్లో ఉన్న రౌడిషీటర్లకు పోలీస్‌స్టేషన్ వద్దకు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని వీరికి అదేశించారు. ఫోక్సో కేసులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ వారికి తెలిపారు.

అన్నదాత సుఖీభవతో రైతుల కళ్లల్లో వెలుగులు..

క్రిష్ణగిరి, ఆగస్టు2, ప్రభాతవార్త :

ఈఅన్నదాత సుఖీభవ పథకంతో రైతుల కళ్లల్లో వెలుగులు కనిపిస్తున్నాయని మండల టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షుడు మర్రిశ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో అన్నదాన సుఖీభవ పథకంను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.డి.పి పార్టి రైతుప్రభుత్వం అన్నారు. మానాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా నేడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చే శారన్నారు.నేడు 7వేల రూపాయలు జమచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం వాటాగా 2వేలు,రాష్ట్రం వాటాగా 5వేలు ఇవ్వడం జరిగిందన్నారు.మండలంలో 15 పంచాయితీల నుంచి 13,945 మంది రైతులు అర్హత కలిగి ఉన్నారన్నారు. సుమారు 97,61,5000 రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. నేరుగా రైతుల అకౌంట్లలో జమచేస్తారన్నారు.ఈ కార్యక్రమంను వీక్షించడానికి అన్ని రైతుసేవ కేంద్రాల్లో ప్రక్షత్య ప్రసారం ఉంటుందన్నారు. రైతులు దీనిని చూడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, మహేంద్ర, ఏ.ఇ.ఓలు అనిల్, భీమ్లానాయక్, మండల తెలుగుయువత అధ్యక్షులు రఫీసాహెబ్, ప్రధానకార్యదర్శి గురుస్వామి, మండల ఉపాధ్యాక్షుడు దామోదర్‌నాయుడు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

నందికొట్కూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తున్న ప్రకృతి వ్యవసాయ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఏపిసిఎన్ఎఫ్ అన్ని క్యాడర్ల సిబ్బందికి గత ప్రభుత్వం 13నెలలుగా వేతనాలు బకాయి పెట్టిందని వెంటనే చెల్లించాలని ఉద్యోగులు కోరారు. శనివారం స్తానిక మార్కెట్‌యార్డులో ఎమ్మేల్యే గిత్తా జయసూర్యను కలిసి వినత పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా యూనియన్ నాయకులు రమేష్, నిర్మల మాట్లాడుతు దాదాపు 14 వేల మందికి గత ప్రభుత్వంలో వేతనాలు ఇవ్వకుండ బకాయి పెట్టిందని దీంతో మాకుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకొని పోయాయని కావున ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తున్న కూటమి ప్రభుత్వం వెంటనే బకాయిలు వేతనాలను చెల్లించాలని వారు కోరారు. అదే విధంగా ఎన్ఎఫ్ఎ నుండి గ్రామ స్థాయిలో సిఆర్‌పి వరకు 15 సంవత్సరాల నుండి పిఎఫ్,ఈఎస్ఐ లేకుండా హెచ్ఆర్ పాలసీ లేక ఉద్యోగ భద్రతకై ఎదురు చూస్తున్నామని,కావున హెచ్.ఆర్.పాలసీ అమలు చేసి ఈ వ్యవస్థను ముందుకు నడిపించాలని వారు కోరారు. దీనిపై స్పంధించిన ఎమ్మేల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార క్రమంలో అయ్యస్వామి, దాస్, పరమేష్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు పిలుపివ్వలేదని జెసికి వినతి

గూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త ః

అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి తమకు పిలుపివ్వలేదని గూడూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమాన్ని గూడూరు పట్టణంలో నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ మండల్లాలకు సంబంధించిన రైతుల సమక్షంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని వ్యవసాయ అధికారులు ఎంతో ఆర్బాటంగా చేపట్టారు. అయితే ఈ కార్యక్రమానికి గూడూరు నగర పంచాయతీ పాలక వర్గంకు పిలుపులేదు. దీంతో ఇక్కడి పాలకవర్గం సభ్యులంతా ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు తమకు ఎందుకు పిలువల్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని ఇక్కడికి వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం,రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న,కౌన్సిలర్లు జ్యోతి,బి.ఉరుకుందమ్మలు వినతి పత్రం అందజేశారు. అంతే గాక ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులకు తప్పని సరిగా ప్రొటోకాల్ పాటించాల్సి ఉండగా ఈ నిబంధనను మరచిన ఆయా మండల వ్యవసాయ అధికారులపై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని కూడా జె.సిని కోరారు.

మీకు దూర విద్యలో శ్రమ పడకుండా విద్యను అభ్యసించాలా రండి నంద్యాలకు?

నంద్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్తప్రతినిధి :

సహజంగా కష్టేపలి అంటారు కష్టపడితే పలితము ఉంటుంది.కాని ఇక్కడ మీరు ఎలాంటి శ్రమపడకుండా ఇంట్లో దర్జాగా కూర్చుకుని మీ పనులు చేసుకుంటు దూర విద్యనపేరుతో ఉన్న చదువులు చదువాలంటే పైసులు ఇస్తే చాలు దర్జాగా మాస్ కాపింగ్‌తో మీకు సర్టిఫికేట్ వస్తుందనే వాదనలు నంద్యాల దూరవిద్యలో వినిస్తోన్నాయి. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల డిగ్రీ డిస్టెన్స్ పరీక్షలు చదువాలంటే అడిగినంత పైసలు ఇస్తే చాలూ మీకు కష్టపడకుండా మాస్ కాపింగ్ చేయించి మీకు సర్టిపికెట్టు జారీ చేస్తున్నారే అరోపనలు ఉన్నాయి. ఈ మాస్ కాపింగ్‌ను నంద్యాల దూరవిద్యకేంద్రాలు యదేశ్యగా ప్రోత్సహిస్తున్నాయని పలువురు అంటున్నారు. నంద్యాలలోని మున్సుపల్ కార్యాలయ సమీపములో ఓ కళాశాలలోఅచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ డిస్టెన్స్ పరీక్షలు నిర్వహిస్తు ప్రత్యక్షంగా పుస్తకాలు పెట్టి పరీక్షలు వ్రాయిస్తున్నారే అరోపనలు ఉన్నాయి.విద్యార్తులనుండి అదిక ఫీజులు వసలూఉ చేసి చూసి రాసేందుకు అవకాశము కల్పిస్తున్నారే విమర్శలున్నాయి. విద్యాశాఖ మరియు అచార్చ నాగార్జున విశ్వవిద్యాలయం అదికారులు కూడా ఇందుకు వత్తాసు పలుకుతున్నారనే అరోపనలు బలంగా వినస్తోన్నాయి.ఇంత మాస్ కాపింగ్ జరుగుతున్న యూనివర్శిటి వారు అటు వైపు కన్నెత్తి చూడా చూడటము లేదని తెలుస్తోంది.ఎగ్జామిషన్ స్కాడ్ మిరయు ఎయన్‌యు అదికారులు పేరు చెప్పి నిర్వహకులు విద్యార్తులునుంచి బారీ డబ్బులు వసూలు చేస్తున్నారే విమన్శలు వెళ్లవెత్తుచున్నాయి.నంద్యాల పట్టణ నడిబోడ్డున మున్సుపల్ కార్యాలయం సమీపములో కళాశాల డిస్టెన్స్ విద్యను కొనసాగిస్తుంది అలాగేచిన్న పిల్లలకు పాఠశాలను కూడా నడుపుతున్నారు ఇక్కడ ఇలా జరుగుతున్న విద్యాశాఖ వారికి అనుమతులు ఎలా ఇస్తారనిప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి అచార్చ నాగార్జునయూనివర్శిటీ అదికారులు తక్షణమే ఈకళాశాలను తనికీ నిర్వహించి మాస్ కాపింగ్ అరికట్టాలని ప్రజా సంఘాలు డిమాండు చేస్తున్నాయి.

అన్నదాతకు రెట్టింపు సంతోషం

– మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ – వెల్దుర్తి రైతుసేవాకేంద్రంలో రైతులతో కలిసి సిఎం చంద్రబాబునాయుడు కార్యక్రమం వీక్షించిన నాయకులు, అధికారులు

వెల్దుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త :

అన్నదాతకు రెట్టింపు సంతోషాన్ని కూటమి ప్రభుత్వంలో దక్కిందని తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి రైతుసేవాకేంద్రం–1లో ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన శనివారం అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించడం జ్ఞానేశ్వర్‌గౌడ్, తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిటి గురుస్వామిరెడ్డి, ఏఓ అక్బర్‌బాష, రైతులతో కలిసి టివిలో వీక్షించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ సూపర్‌సిక్స్‌లో భాగంగా రైతుల మేలుకై ఈ అన్నదాతసుఖీభవ–పిఎం కిసాన్ పథకాన్ని సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు.దీంతో రైతులకు ఇస్తామన్న రూ.20వేల రుపాయల్లో మొదటి విడతగా ప్రతిరైతుకు వారి బ్యాంక్ ఖాతాల్లో రూ.7వేలు నగదు జమ చేయడం జరిగిందన్నారు.వెల్దుర్తి గ్రామంలోని 1704 మంది రైతులు రూ.1.20 కోట్ల రుపాయలు లబ్ది పొందడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిటి గురుస్వామిరెడ్డి, ఏఓ అక్బర్‌బాష మాజీ జడ్పీటిసి ఐజయ్య, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవెంతుర్ల గ్రామంలో సిఎంకు ధాన్యాభిషేకం

కొలిమిగుండ్ల, ఆగష్టు 2, ప్రభాతవార్త ః

కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెద్దవెంతుర్ల గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ ప్రారంభిస్తున్నశుభసందర్భంన గ్రామానికి చెందిన రైతు సేవా కేంద్ర పరిధిలో వున్న రైతులందరు కలిసి కృతజ్ఞతాభావంతో సిఎం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఫోటోలకు ధాన్యాభిషేకం చేశారు. అనంతరం నరేంద్రమోడీ మరియు నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని వీక్షించారు. సంకీర్ణప్రభుత్వం యొక్క పరిపాలన మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామిలను నేరవేర్చడంలో ప్రభుత్వానికి చిత్తుశుద్ధి ఉందని రైతులు కొనియాడారు. ఎం శివరామిరెడ్డి, చెన్నారెడ్డి, ద్వారాకానాద్‌రెడ్డి, గోవర్ధన్, నరసింహులు, శంకర్‌నాయుడు,పివి కొండారెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ పి.ఆదినారాయణ, సి చిన్న సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బోయ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్ ను తనిఖీ

: సిబ్బంది లేని కారణంగా సోకాజ్ నోటీసు ఇచ్చిన డిఎంహెచ్ఓ

కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 2 ప్రభాతవార్త :

కర్నూలు డిఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ సాయంకాలం నంద్యాల జిల్లా పగిడ్యాల లో జరిగిన ఒక సంఘటన మీద కర్నూలు లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి తనిఖీ కొరకు వెళ్ళగా అక్కడ తగిన సమాచారము ఇవ్వడానికి డాక్టర్లు , మానేజ్మెంట్, సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కొద్దిసేపు వేచి ఉండి తరువాత వేనుతిరగడం జరిగినది. తదుపరి ఆ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీచేయడం జరిగినది. డి ఐ ఓ డాక్టర్ నాగప్రసాద్ బాబు,బి.ఈ.ఎం.ఓ.శ్రీనివాసులు శెట్టి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

లక్ష్మాపురంలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపిటిసి గౌరమ్మ

పగిడ్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త :

పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు శనివారం ఎంపిటిసి ఈడిగె గౌరమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు యువనాయకులు మద్దిలేటి గౌడు, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి గోవిందు, టిడిపి నాయకులు సిఎం సమీన్, నాగేంద్ర, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను ప్రయివేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలి

మద్దికెర, ఆగస్టు02, ప్రభాతవార్త;



మండలకేంద్రమైన మద్దికెరలో ఎమ్మార్పీఎస్ కమిటీల నియామకం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ మాదిగలకు రిజర్వేషన్ ప్రకారంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల మాదిరిగా ప్రయివేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీ సభ్యులు నియమించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గద్దల నాగరాజు, ఉపాధ్యక్షులుగా చెరువు చంద్ర, కార్యదర్శిగా పారా రత్నమయ్య, ప్రచార కార్యదర్శిగా పారా నరేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండెల రాంబాబు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఫోటోగ్రాఫర్ రాఘవేంద్ర, కొమ్మి రామంజి, ఉలిగప్ప, ఈశ్వరయ్యలను ఎన్నుకున్నారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద 15,206 మంది లబ్ధిదారులు

– మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ – మొదటి విడత కింద ఒక్కొక్క రైతు ఖాతాల్లో రూ.7 వేలు జమ – మండల వ్యవసాయ అధికారిణి హేమలత

దేవనకొండ, ఆగస్టు02, ప్రభాతవార్త :

దేవనకొండ మండలంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధిదారులు 15,206 మంది రైతులు ఉన్నారని మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) ఉషారాణి తెలిపారు. శనివారం స్థానిక రైతుసేవా కేంద్రంలో సీఎం చంద్రబాబునాయుడు పథకం అమలు చేస్తున్న టెలీ కాన్ఫ్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అర్హత గల రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈసాయం మూడు విడతలుగా జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.7 వేలు, రబీ సీజన్‌లో రూ.7 వేలు, వేసవి సీజన్‌లో రూ.6 వేలు చొప్పున నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. భూమిలేని కౌలు రైతులకు మొదటి విడతలో నిధులు లభించకపోయినా రబీ సీజన్, వేసవి సీజన్‌లలో చెరో రూ.10 వేలు చొప్పున నిధులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని 15,206 మంది రైతులకు రూ.10,64,42,000 నిధులు జమ కానున్నాయన్నారు. ఇంకా అర్హులైన రైతులకు నిధులు రాకపోతే ఈనెల 3వ తేదీన గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్ పర్సన్ బుజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కరగౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఉచ్చిరప్ప, టీడీపీ నాయకులు ఆకుల వీరేష్, మలకన్న, శాంతికుమార్, ఉప సర్పంచ్ సుభాన్, రాజాసాహెబ్, మస్తాన్, తిమ్మయ్య, బీజేపీ నాయకులు వీరయ్య, జనసేన నాయకులు ఉచ్చిరప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లికార్జున, అబ్దుల్‌సలాం, గ్రామ వ్యవసాయ సహాయకులు కళావతి, హసీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నల్లమల గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయాలు జరిపితే పిడియాక్టు తప్పదు

: సారా రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన : గ్రామాలలో నాటుసారా విక్రయాలు జరిపితే కేసులు నమోదు : ఆత్మకూరు ఎక్సైజ్‌శాఖ సిఐ ఇరిగెల మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు02, ప్రభాతవార్త :

నల్లమల గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయాలు కొనసాగిస్తూ, అక్రమ వ్యాపారాలకు పాల్పడితే పిడి యాక్టు కేసులు నమోదు చేయక తప్పదని ఆత్మకూరు ఎక్సైజ్‌శాఖ సిఐ ఇరిగెల మోహన్‌రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయాలు జరుపుతూ ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారిపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక నిఘా ఉంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాటుసారా నిర్మూలన కోసం నవదోయ 2.0 కార్యక్రమాని చేపడుతూ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నాటుసారాకు బానిసలుగా మారీ యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు. నల్లమల అటవీ ప్రాంతంలోని సిద్దాపురం, కొట్టాలచెరువు, వెంకటాపురం, పెద్దఅనంతాపురం, ఎస్ఎన్ తాండ, బైర్లూటి చెంచు గూడెంతో పాటు కొత్తపల్లి మండల పరిధిలోని ఎర్రమఠం, గువ్వలకుంట్ల ముసలిమడుగు శివపురం తదితర గ్రామాలలో నాటుసారా నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. పాములపాడు మండంలోని వేంపెంట, పాములపాడు, మద్దూరు పలు గ్రామాలలో నాటుసారా విక్రయాలపై దాడులు నిర్వహిస్తున్నామన్నారు. సిద్దాపురం గ్రామానికి చెందిన కొంత మంది తీరు మారకపోవడంపై పిడియాక్టు కేసులు నమోదు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. నాటుసారా తయారి విక్రయాలలో మార్పూ రాకపోతే అలాంటి వారిని గుర్తించి తప్పని సరిగా పిడియాక్టు కేసులు నమోదు చేసే విదంగా ఎక్సైజ్‌శాఖ పనిచేస్తుందని వివరించారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని వెలుగోడు, పాములపాడు, శ్రీశైలం, ఆత్మకూరు, కొత్తపల్లె మండలాల పరిధిలో నాటుసారా నిర్మూలనపై దాడులు కొనసాగించే విదంగా ప్రత్యేకొ చొరవ తీసుకుందన్నారు. ఎక్సైజ్ అధికారులకు ప్రజలు సహకరిస్తే నాటుసారా నిర్మూలనపై ప్రత్యేక ఉక్కుపాదం మోపి నాటుసారా అమ్మకాలు, తయారి కేంద్రాలపై సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని మీడియా ముఖంగా తెలియజేశారు.

రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం

హోళగుంద, ఆగష్టు02, ప్రభాతవార్త :

రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ యొక్క ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ అన్నారు. శనివారం మండల వ్యవ సాయ అధికారి లోకదళ్ ఆనంద్ అధ్యక్షతన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైతు సేవ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ హోళగుంద మండలానికి సంబంధించి మొత్తం 8280 మంది రైతులకు గాను 5 కోట్ల ఆరవై మూడు లక్షల రూపాయాలు మండల రైతులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం జమ చేసినట్లు వారు తెలిపారు. ఈ పథకం కింద 46.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో మొదటి విడత డబ్బులు ఒక్కొక్క రైతు ఖాతాకు రూ.7000 జమ కానున్నాయని, రెండో విడత కింద మరో 7000, మూడో విడత కింద 6000 చొప్పున మొత్తం ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అబ్దుల్ సుభాన్ ఎర్రి స్వామి సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ గిరి బసవరాజు దిడ్డి వెంకటేష్ కుడ్లూర్ ఈరప్ప అబ్దుల్ రెహమాన్ వలిభాష జాకీర్ బాగోడి రాము శాలి అమాన్ రాజా పిరన్న ఏఈఓ విరుపాక్షి ఆర్.బి.కె సిబ్బంది రాజు నాయక్ రమేష్ శివ కృష్ణా నాయక్ నరసింహ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్..

: రూ.17.19కోట్లు లబ్ది : ఆత్మకూరు మండలంలో 7,257మంది రైతులకు రూ.4.94కోట్లు

ఆత్మకూరు, ఆగష్టు02, ప్రభాతవార్త :

భూమినే నమ్ముకొని ఆరుకాలం కష్టపడి రైతన్నలను దేశానికే రారాజుగా చేయాలనే లక్ష్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని టిడిపి మండల నాయకులు శివప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సొంపల్లె తిరుపమయ్య, శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, కరివేన సీనియర్ నాయకులు కొండలరావు, టిడిపి ఎస్టీ నాయకులు రవీంద్రనాయక్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 2025-26 మొదటి విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి తిరుపాలమ్మ, మండల ప్రత్యేకాధికారిణి తులసిదేవి హాజరైయ్యారు. అనంతరం పిఎం, సిఎం లైవ్ చిత్రంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ లబ్దిపొందిన రైతుల వివరాలను తెలపడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 25018మంది రైతులకు రూ.17.19కోట్లు లబ్ది పొందారని తెలిపారు. ఆత్మకూరు మండలంలో పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు 7,257మంది రైతన్నలకు రూ.4.94కోట్లు మొదటి విడతలో రైతుల ఖాతాలలో జమ కావడం జరిగిందని వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో రైతన్నలకు అన్నదాత సుఖీభవ చేకూరడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల ఖాతాలలో వరుసగా మొదటి విడతలో నగదు జమ కావడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో రైతన్నలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అందించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. రైతన్నలకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టులకు నిదులు కేటాయించి చెరువులు నింపి అన్నదాతకు అండగా నిలిచన చరిత్ర ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో రైతన్నల శ్రేయోస్సు కోసం నిరంతరం రైతు శ్రామికుడిగా పనిచేస్తూ రైతన్నల కష్టసుఖాలను తెలుసుకుంటూ చెరువుల ద్వారా రైతులకు సాగునీరు అందించే దిశగా ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తూందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్న నగదు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కష్టపడే ప్రతి రైతుకు అన్నదాతకు ప్రభుత్వం అమలు చేసే సబ్సిడి ఎరువులు విత్తనాలు అందించడంలో వ్యవసాయశాఖ కీలకంగా ఉంటుందని తెలిపారు. మండల తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ కార్యాలయ అధికారి ఉమ్మర్, వ్యవసాయ సిబ్బంది, పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధేయ్యం – అన్నారపు శేషిరెడ్డి

– అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద 5827 లబ్ది

వెలుగోడు, ఆగష్టు2, ప్రభాతవార్త ;

రాష్ట్రంలో రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధేయ్యమని తెదేపా శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి అన్నారు. శనివారం అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పరపతి వ్యవసాయ సహకార సంఘం వెలుగోడు కార్యాలయంలో ఏఓ స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ కార్యక్రమ సందేశాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా రైతులకు చూపించారు. అయన మాట్లాడుతూ మొదటి విడతలో వెలుగోడు మండలంలోని 5,827మంది లబ్దిదారులకు రూ. 4కోట్ల రూపాయాలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ 5వేలు, కేంద్ర ప్రభుత్వ రూ2వేల రూపంలో లబ్దిదారులబ్యాంక్ ఖాతాలలో రూ.7వేలు జమ చేయడం జరిగిందన్నారు. మత్స్యశాఖ జేడీ హీరా నాయక్, ఏడీఏ ఇన్‌చార్జ్ శశికళ, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడీఓ మధుసూధన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సుధారాణి, తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్,భాజపా మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, సీనియర్ నాయకులు మండ్ల శంకర్‌రెడ్డి, డాక్టర్ జాకీర్ హుసేన్, అమీర్ హంజా, రైతులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్

విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి : జిల్లా కలెక్టర్

ఎమ్మిగనూరు,ఆగస్టు 02 ప్రభాతవార్త:

విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, లక్ష్యాల సాధనకు కష్టపడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు.. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని గురుకుల బాలికల జూనియర్ కళాశాల, గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం, తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రమ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు" అని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు.. విద్యార్థులు తమ చదువులోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలో కూడా ముందుండాలని సూచించారు. చిన్న వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజనీర్లు వంటి ఉన్నతమైన లక్ష్యాలను నిర్ణయించుకుని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కళాశాలలకు సమానంగా ప్రభుత్వం గురుకుల విద్యాసంస్థలకు ఆధునిక సదుపాయాలు అందజేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రాథమిక స్థాయిలోనే పునాది బలంగా ఉండాలని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌తో తమ అభిప్రాయాలు, సందేహాలు పంచుకున్నారు. వసతి గృహాల్లోని సదుపాయాలు, భోజన నాణ్యత, పాఠశాల వాతావరణం గురించి వివరించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా కలెక్టర్ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని పాఠశాల, కళాశాలల్లో నాణ్యమైన బోధనతో పాటు విలువ ఆధారిత విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న పథకాలు, ముఖ్యంగా గురుకుల పాఠశాలల ప్రాముఖ్యత, వాటి ద్వారా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను గురించి కలెక్టర్ వివరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఇంజనీర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే డిజిటల్ క్లాసులకు ఇంటర్నెట్ సదుపాయం కావాలని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. కలెక్టర్ సానుకూలంగా స్పందించి అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తహసిల్దార్ శేషఫణి, కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య లత, పాఠశాల ప్రిన్సిపల్ సామ్రాజ్యం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లక్షమంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసిన సిఎం



- మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి

పగిడ్యాల, ఆగస్టు 2,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా లక్షమంది వితంతువులకు కొత్త పెన్షన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేశారనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి,పాత ముచ్చుమర్రి గ్రామ సచివాలయాల పరిధిలోని వితంతువులకు శనివారం బైరెడ్డి రాజశేఖరెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువులకు పెన్షన్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి అండగా నిలువడం అభినందనీయమన్నారు. లక్షమంది వితుంతువులకు పెన్షన్లు మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. వితంతువులకు కొత్తగా పెన్షన్లు అర్హులైన వారందరికీ మంజూరు చేసివారికి భరోసా ఇచ్చారన్నారు. వితంతువులకు మంజూరైన పెన్షన్లు ఆగస్టునెల నుండి ప్రతి నెల క్రమం తప్పకుండా అందజేయడం జరుగుతుందన్నారు. కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి గ్రామ సచివాలయాల పరిధిలో మంజూరైన వితంతువులకు పెన్షన్లు మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి పంపణీ చేశారు. ఈ సందర్భంగా వితంతువులు బైరెడ్డి రాజశేఖరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత ముచ్చుమర్రి గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న యాదవ్, కొత్త ముచ్చుమర్రి గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ఖాశీం, గ్రామ సచివాలయ సిబ్బంది,

అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు లబ్ధి

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత సీఎంకే దక్కుతుంది
- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, ఆగస్టు02, ప్రభాతవార ;

అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జనసేన ఇన్‌చార్జి లక్ష్మన్న, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మంత్రాలయంలో అన్నదాత సుఖీభవ పథకం మెగా చెక్కును వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్క హామీని అమలు పరుస్తూ సీఎం చంద్రబాబునాయుడు ముందుకెళ్తున్నాడన్నారు. గత ప్రభుత్వం అరకొర సంక్షేమం చేసిందన్నారు. బీమాకు ప్రీమియం కూడా చెల్లించకుండా గుండు సున్నా చుట్టిందన్నారు. రైతులకు మేలు చేకూర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని చెప్పారు. ఈ సందర్భంగా మూడు మండలాల రైతులకు డ్రాగ్ డ్రోన్స్ పంపిణీ చేసి డెమో పర్పస్‌ని వ్యవసాయ అధికారులు చూపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, నీటి సంఘం చైర్మన్లు, డైరెక్టర్లు, టీడీపీ, ఐటీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రూ.64లక్షలతో ట్యాంకు నిర్మాణ పనులకు భూమిపూజ

ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు

ఆత్మకూరు,ఆగస్టు02,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరెడ్డి సహకారంతో శనివారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో రూ.64లక్షలతో ట్యాంకు నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని టిడిపి మండల నాయకులు శివప్రసాద్‌రెడ్డి, శ్రీశైలం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ శివరామిరెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రబాబులు అన్నారు. ముందుగా గ్రామ నాయకులు ప క్రుదిన్, సర్పంచ్ బాబు ఆధ్వర్యంలో పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ విజయరావు, పవన్‌లు ముఖ్య అతిథులను గౌరవంగా ఆహ్వానించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పక్కిరయ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు ఇటికల బాబు, దినకర్ రావు, టిడిపి సీనియర్ నాయకులు రామనర్సయ్య, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్‌జూబ్లి గవర్నమెంట్ కళాశాలలో సీటు సాధించిన ఆదర్శపాఠశాల విద్యార్థి

రుద్రవరం, ఆగష్టు 2, ప్రభాతవార్తః

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలకు చెందిన విద్యార్థిని బి సంధ్యరాణి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటుతూ సిల్వర్‌జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కర్నూలులో ప్రవేశ పరీక్షల్లో 18వ ర్యాంకు సాధించి కళాశాలలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర భ్రంగా శనివారం వారు మాట్లాడుతూ సంధ్యరాణి 945 మార్కులు సీఈసీలో తెచ్చుకొని జిల్లా మొదటిస్థానంలో నిలిచి ప్రతిభ అవార్డుకు ఎంపికయ యిన్నారు ఇప్పుడు 18వ ర్యాంకు సాధించి ఈ విజయంతో తన కృషి పట్టుదల ఉపాధ్యాయుల మార్గదర్శకతకు నిదర్శంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు జయపాల్, బాబాయ్ ఆమెను అభినందించారు. ఈవిజయం పాఠశాలకే గర్వకారణమని భవిష్యత్తులోమరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మా పాఠశాల తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

6 మందిపై కేసు నమోదు

- ఎస్ ఐ మహమ్మద్ రఫీ

రుద్రవరం, ఆగష్టు 2, ప్రభాతవార్తః

వ్యక్తిపై దాడిచేసిగాయపరిచిన సంఘటనలో 6 మందిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చిన్నకంబలూరు గ్రామానికి షేక్ మహబూబ్‌బాషను అతని తమ్ముడిని బావమర్దిని అదే గ్రామానికిచెందిన లింగారెడ్డి మరో ఐదు మంది కలిసి తమ అడవారినిచూసి అసభ్యంగా మాట్లాడుతున్నారని అనుమానంతో దాడిచేసి గాయపరిచారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

జగన్ విధ్వంస పాలన నుండి ఇప్పుడే కోలుకుంటున్న రాష్ట్రం

నందికొట్కూరు,ఆగష్టు 2,ప్రభాతవార్త:

గత అయిదేళ్ళ జగన్ విధ్వంస పాలన నుండి అన్ని విధాల చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని పరిపాలనా అనుభవం గల నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నదని నియోజవకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శనివారం స్తానిక మార్కెట్‌యార్డులో చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన అన్నదాత సుఖీభవ -పి.ఎం.కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమానికి ఎమ్మేల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం మూడు విడతలలో రూ, 20 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు 164 సీట్లతో అధికారం ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సి.ఎం.చంద్రబాబు హార్నిశలు కష్టపడుతు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాబు ష్యూరిటి-భవిషత్తు గ్యారెంటీ పేరుతో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని, సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం, అన్న క్యాంటిన్లు, ఉచితగ్యాస్, నేడు అన్నదాత సుఖీభవ, ఈ నెల 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. నేడు నియోజకవర్గంలోని నందికొట్కూరు మండలంలో 5172, మిడుతూరు 8310,జూపాడుబంగ్లా 7157, పాములపాడు 6865,పగిడ్యాల 3137, కొత్తపల్లి 6093 మంది మొత్తం 36,734 మంది రైతులకు రూ.7 వేలు చొప్పున రూ.25.14 కోట్లు రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి జమ చేస్తున్నట్లుగా ఎమ్మేల్యే తెలిపారు. నిరంతరం రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి షబీయా పర్వీన్, ఆర్డీఓ నాగజ్యోతి,ఏడిఏ గిరీష్, తహాసిల్దార్లు బి.శ్రీనువాసులు, శివరాముడు, చంద్రశేఖర్ నాయక్, ఉమావాణి, మండల వ్యవసాయ శాఖ అధికారులు పి.షేక్షావలి, పరమేశ్వర్‌రెడ్డి, సహకార సొసైటి చైర్మన్లు ఎస్.మూర్తు జావలి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సీఈవోలు మొల్ల రబ్బానీ, సయ్యద్ ఖాజావుస్సేన్, అశోక్‌కుమార్, చంద్రశేఖర్‌గౌడ్, మల్లికార్జున, బిజేపి నాయకులు దామోదర్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు కాతా రమేష్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన ఘనత సీఎంకే దక్కుతుంది
- కర్నూలు జిల్లా కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, ఆగస్టు02, ప్రభాతవార్త; రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతులందరూ సంతోషంగా ఉన్నారని కర్నూలు జిల్లా కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ప్రకాశం జిల్లాలో అమలు చేసిన సందర్భంగా ఈ మేరకు శనివారం నియోజకవర్గకేంద్రమైన ఆలూరులోని వ్యవసాయ కార్యాలయం వద్ద సీఎం చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలూరు ఏడీఏ చెంగల్ రాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్నూలు జిల్లా కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ పేదల దరికి చేరుస్తున్నాడన్నారు. పేదల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని చెప్పారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలు కావడంతో ఖరీఫ్, రబీ, వేసి సీజన్‌లలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఆ డబ్బులను రైతులు పంటల పెట్టుబడులకు ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఎరువులు, విత్తనాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబునాయుడు వెనక్కు తగ్గలేదన్నారు. ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ మరోవైపు సంక్షేమ పథకాలను పేదల దరికి చేరుస్తున్నాడన్నారు. ఆలూరు నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.31.6565 కోట్లు, పీఎం కిసాన్ కింద రూ.11.101 కోట్లు మొత్తం రూ.42.76 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. అలాగే ఇదే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చిరంజీవి, ఏబీసీ హెచ్ఎన్ఎస డీసీ చైర్మన్ కిష్టప్ప, రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, దేవేంద్రప్ప, మాజీ జెడ్పీటీసీ మీనాక్షినాయుడు, ఆలూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామనాథ్‌యాదవ్, బీజేపీ నాయకులు తిమ్మప్ప, జనసేన సీనియర్ నాయకులు తిమ్మయ్య, ఆలూరు, హాలహర్వి మండలాల కన్వీనర్లతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల, గ్రామాల టీడీపీ కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అధికార పార్టికి చెందిన రైతులా.. సరే కాక పోతే.. నో?

నంద్యాల, అగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి

రైతులందరికి యూరియ సకాలంలో అందించాలని సాక్షత్తు జిల్లా కలెక్టరుతో పాటు రాష్ట్రంలోని అన్ని శాఖల మంత్రులు చివరికు రాష్ట్ర ముఖ్యంత్రి ,డిప్యుటి ముఖ్యమంత్రి కూడా అదేశాలు జారీ చేశారు రైతులకు రాజకీయలు అంట గట్ట వద్దని వారికి కావల్సిన ఎరువులు నిబందనలు ప్రకారము అందించాని అదేశాలు జారీ చేస్తే ఇక్కడ ఒక ఫీల్డు అసిస్టెంటు మీరు తెలుగుదేశం పార్టికి చెందిన రైతులా అయితే సరి కాక పోతే (వైసిపిమద్దత్తుదారులా) నో అంటు రైతు భరోసా కేంద్రములో భీస్మించి కూర్చుని మరీ రైతులను గెంటి వేస్తున్న వైనము గోస్పాడు మండలంలోని సాంబవరము గ్రామంలో జరుగుతోంది. వివరాలోకి వెళ్లితే నంద్యాలజిల్లా యూరియా కొరత లేదని ఇటీవల 3500 మెట్రిక్ టన్నులు యూరియు 1వ తేదినే దిగుమతి అయిందని అంతకు మునుపు 1100 మెట్రిక్ టన్నుల యూరియా స్టాంటు ఉందని సాక్షత్తు జిల్లా సర్వోన్నతఅదికారి చెప్పారు. ఎవరికి ఎన్ని కావల్సిన తగు మోతాదులో తీసుకుని వాడుకోవాలని వృదా చేయరాదని అదేశాలు జారీ చేశారు. అయితే గోస్పాడుమండలంలోని సాంబవరము గ్రామంలో ఒక ఫీల్డు అసిస్టెంటు రైతు భరోసా కేంద్రంలో కూర్చోని రైతులకు రాజకీయ రంగు పూసి తెలుగు దేశం మద్దత్తుదారులకే యూరియా పంపిణీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. అదికార పార్టి కాక పోతు నో యూరియా అంటు రైతులు అక్కడినుండి గెంటి వేస్తున్నారనే రైతులు అరోపిస్తున్నారు. ఒక రాష్ట్రానిఇక మంత్రి అయి ఉండి తే ఇలాకాలో ఇలాంటివి జరుగుతున్నా చూస్తు ఉన్నారనే మంత్రిపై రైతులు అరోపనులు చేస్తున్నారు. తాము చెప్పిన వారిరే యూరియి అందించాలని అక్కడి అదికార పార్టి నాయకుల కూడా వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారనే వాదనలు వినస్తోన్నాయి.యూరియ కోసం ఉదయం నుండి క్యూలైనులో రైతులు బారులు తీరిన కూడా ప్రయోజనము కనిపించడము లేదు. 10 ఎకారాలు ఉన్న వారికికి రెండు, 20 ఎకరాలు ఉన్నావారికి కూడా రెండే అంటు అదికారులు చెప్పడము విశేషము.దీనికి తోడు అక్కడున్న వ్యవసాయ అదికారులు ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారు అదే మంటే ఇక్కడ ఇంత సేపు నిలబడటము కంటు బయట రూ 100 ఎక్కువ పెడితే దొకరుకుతుంది కాదా అంటు సలహాలు ఇస్తున్నారని రైతులు అంటున్నారు. దీనిపై కలెక్టరు కలుగ జేసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదనడం విడ్డూరం

- మాజీ ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ, ఆగష్టు 2. ప్రభాతవార్తః

వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు జరగలేదని స్థానిక ఎమ్మెల్యే వ్యాఖ్యాలు విడ్డురంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రగుడిదిన్నె గ్రామ అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకోకుండా నోటికివచ్చినట్లు మాటా ్లడడంపై మండిపడ్డారు. కొత్తపల్లి గ్రామానికి సీసీ రోడ్డు వేసిన ఘనత వైసీపీదేనని ఆర్ అండ్ బి రోడ్డు కూడ వేసింది మేమేనని అధారాలతో సహా నిరూపిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది ఎవరు అని తెలుసుకొని ఇప్పటికైనా అబద్దాలు చెప్పడం మానుకొని ఏదైనా ఉంటే అధారాలతో సహా నిరూపించాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో గోట్లూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

మహానంది, ఆగష్టు 2, ప్రభాతవార్తః

రైతుల అభ్యున్నతిగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదటి విడత మెగా చెక్కును ఏవో నాగేశ్వర్‌రెడ్డి రైతులతో కలిసి అవిస్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద శ్రీశైలం నియోజకవర్గం 25018 మంది రైతులకు రూ.17.19 కోట్లు మహానంది మండలానికి సంబంధించిన 4200 మంది లబ్దిదారులకు రూ.2.88 కోట్ల విడుదల చేసినట్లు తెలిపారు. ఏవో నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడతగా అర్హత ఉన్న ప్రతిరైతుకు రూ.7 వేలు రైతు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.7 వేలు ఒకసారి, రబీ సీజన్‌లో మరో రూ.7 వేలు, సమ్మర్ సీజన్‌లో 6 వేలు మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమచేయనుందని తెలిపారు. పొలం లేని కౌలు రైతులకు కౌలు కార్డు ఆధారంగా రబీలో రూ.10 వేలు సమ్మర్‌లో రూ.10 వేలు జమచేయనున్నట్లు తెలిపారు. ఆర్వోఎస్ 6 భూములకు కూడ పథకం వర్తిస్తుందన్నారు. 10 సెంట్లు లోపల ఉన్న పొలం ఉన్న రైతులకు అదేవిధంగా 18 వయసు ఉన్న రైతులకు ఈపథకం వర్తిస్తుందన్నారు. పొలం లేని రైతులకు ఇన్నాప్ టాక్స్‌పై చేస్తున్న రైతులకు, చనిపోయిన వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నరాల మౌలీశ్వర్‌రెడ్డి, జనసేన నాయకులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ లక్ష్యం

కొత్తపల్లె, ఆగష్టు 2, ప్రభాతవార్తః

అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు అన్నారు. అన్నదాత సుఖీభవ ప్రారంబించే సందర భ్రంగా శనివారం మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామంలో రైతులతో కలిసి చంద్ర బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పిఎం కిసాన్‌తోకలిపి రూ.13500 మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకునేవారని దాని కూటమి ప్రభుత్వం రూ.20వేలకు పెంచిందన్నారు. మల్యాల హోద్రినీవా కాల్వ వెడల్పు పనులు చాలెంజ్‌గా తీసుకొని వందరోజుల్లో ్ల పూర్తిచేసి ఆయకట్టు ప్రతిఎకరాకు నీరు అందించే ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రైతులకు రాయితీ పనిముట్లు, తోటల సాగుకు ఆర్థికసాయం వంటి ఎన్నోపథకాలు అందిస్తుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వానికి అధికారం ఇస్తే రాష్ట్రం అప్పులమయంగా మార్చారన్నారు. అలా కాకుండా రైతులు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి చంద్రబాబు పాలన రావాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి శివారెడ్డి, కొలనుభారతి క్షేత్ర చైర్మన్ వెంకటనాయుడు, టిడిపి నాయకులు వెంకటరాముడు, జగదీష్ నాయుడు, శివపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసయాదవ్, బోయ రామకృష్ణ, కొత్తపల్లె మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.